



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 07 డిసెంబర్ 2025


## సత్తుపల్లి వన్యప్రాణుల అక్రమ వేట కేసులో

# ప్రధాన నిందితుల అరెస్ట్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఇటీవల సత్తుపల్లి అర్బన్ పార్క్ పరిధిలో జరిగిన వన్యప్రాణుల అక్రమ వేట కేసు నేపథ్యంలో ఈ కేసు పురోగతిపై ఆయన కీలక వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ వివ రాలు మరియు అరెస్టులు సుదీర్ఘ గాలింపు చర్యలు, నిరంతర నిఘా, ప్రత్యేక బృందాల సమన్వయంతో ఈ కేసులో ప్రధాన నిందితు లైన మెచ్చ రాఘు, కుంజా భారత్‌లను అటవీశాఖ–జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా అరెస్ట్ చేసింది.

అరెస్టు అనంతరం నిందితులను సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరు పరచ ˊగా న్యాయస్థానం వారిని 16.12.2025 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిన్నారు. చట్టపరమైన చర్యలునిందితుల పై తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్ 1967, వైల్డ్ లైఫ్( ప్రొటెక్షన్) యాక్ట్ 1972 మరియు Arms యాక్ట్, 1959లలోని సంబంధిత నిబంధనల కింద కఠిన కేసులు నమోదు చేయబడ్డాయని డీఎఫ్ఓ పేర్కొన్నరు అడవి జంతువుల వేట, వన్యప్రాణుల హానీ, అక్రమ ఆయుధ విని యోగంపై శూన్య సహన విధానంతో కొనసాగుతున్నామని ఆయన వివరించారు.

2లో

### గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ

## పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు...

### –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు, రెండవ దశ పోలింగ్

2లో

## బీఆర్ఎస్' హయాంలోనే

## పల్లెల అభివృద్ధి..మాజీ మంత్రి పువ్వాడ..

2లో



6లో

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు



2లో



## భావితరాల ఐకమత్యం తోనే బహుజన రాజ్యాధికారం



6లో

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నాగండ్ల దీపక్ చౌదరి

6లో



## పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం: పోలీస్ కమిషనర్



2లో

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు














మొదటిపేజీ తరువాయి

బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదీని బ్లాక్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డీసీపీ లా-అర్డర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ హొటల్స్ దేవాలయాలు, షాపింగ్ మాల్స్, రద్దీ ప్రాంతాలు, చారిత్రక కట్టడాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. బ్లాక్ డే సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకుంన్నారు.

# పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-జనవరి మొదటి వారానికి 75 శాతం పిల్లలకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం చేరుకోవాలి**
**-టీచర్ ఫీడ్ బ్యాక్ మేరకు ప్రత్యేకంగా మేటిరియల్స్ సిద్ధం**
**-పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి**
**-ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా అమలు చేసిన ఉపాధ్యా యులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఉపాధ్యాయులు అందించిన ఫీడ్ బ్యాక్ ప్రకారం కార్యచరణ సిద్ధం చేశామని అన్నారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్ధం చేశామని, వెనుక బడిన విద్యార్ధులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభించిన మొదటి వారం కేవలం 11 శాతం విద్యార్థులు మాత్రమే వ్యాఖ్యాలు చదివే సామర్థ్యంతో ఉన్నారని, గత బుధవారం ఆ సంఖ్య 36 శాతానికి చేరిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి మొదటి వారం వరకు 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలలో కొనసాగించాలని ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని, పిల్లలు బట్టి పద్ధతులలో చదవకుండా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్చుకోవాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయం లో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియ జేయాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం సరైన ఫలితాలు అందేలా చూడాలని అన్నారు. ఉపాధ్యా యులు పిల్లల బోధన, రీడింగ్ సామర్థ్యం పెంపుపై అధికంగా దృష్టి సారించేలా చూడాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, మీరు కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పిల్లలకు రోజు రీడింగ్ చేసే అలవాటు వచ్చిందని, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చాలా సంతృప్తిని కలిగించిందని అన్నారు.అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు ద్వారా వచ్చిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఆర్పిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వన్యప్రాణుల అక్రమ వేట కేసులో ప్రధాన నిందితుల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

పహారా వ్యవస్థను బలోపేతం చేయడం, రహస్య సమాచార సేకరణను విస్తరించడం, సున్నిత ప్రాంతాల్లో లక్ష్యిత ప్రత్యేక దాడులు నిర్వహి ంచడం వంటి చర్యలను మరింత దృఢంగా అమలు చేయనున్నట్టు అటవీశాఖ ప్రకటించింది.

"వన్యప్రాణి సంరక్షణ, అటవీ రక్షణ, ప్రజలలో అవగాహన పెంపు కోసం ఖమ్మం అటవీ విభాగం చేపడుతున్న చర్యలను సమాజానికి చేరివేయడంలో మీడియా భూమిక అత్యంత ముఖ్యమైనది. ఖచ్చితమైన సమాచారం, బాధ్యతాయుతమైన ప్రచారం ద్వారా మీరు అందిస్తున్న సహకారం అమూల్యంబీ ఈ మద్దతు ఇదే విధంగా కొనసాగాలని ఆశిస్తున్నాను" అని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్, IFS మీడియా సమావేశంలో తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు...

మొదటిపేజీ తరువాయి

పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చరాదని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరైకేక్ కట్ చేసి హెూం గార్డులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ చూపిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు.సాధారణ విధులు మొదలు వరదలు వంటి క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.హెూంగార్డుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐ రాజిరెడ్డి, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ సురేష్, కామరాజు, సాంబాశివారావు, నాగుల్ మీరా, హెూంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నారు.



# భావితరాల ఐకమత్యంతోనే బహుజన రాజ్యాధికారం

## -అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన కులాల ఐక్యవేదిక జేఏసీ చైర్మన్ , మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా బహుజన ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ ఎనలేని సేవ చేశారని , ఆయన ప్రపంచ జ్ఞాని అని కొనియాడారు . ఆయన ఆశయాలు భావితరాలు ఐకమత్యంతో కుల మత , భేదాలు లేని మానవతా ..దృక్పథంతో స్వేచ్ఛ సమానత్వంతో మెలగాలని ఆయన కన్న కలలు మనం నెరవేర్చాలని వారన్నారు . విశ్వవిఖ్యాత జ్ఞాని భారత దేశ బహుజనుల ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్యాణము పొందిన రోజు భారతీయులకు బహుజనులకు విషాదకరమైన బాధాకరమైన రోజు మానవ సమాజం సోదర భావంతో మెలగాలని కుల , మత , భేదాలు లేని జ్ఞానవంతమైన సమాజం నా భారతదేశం ఉండాలని, తన జీవితాంతం పోరాడి ఆరాటపడిన అలసి సొలసిన భరతమాత ముద్దుబిడ్డ ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు . ఎంతో భవిష్యత్తు ఉన్న బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి అకాల మరణం పట్ల సానుభూతిని ప్రకటిస్తూ సాయి ఈశ్వర చారి చిత్రపటానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ , మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుంతెటి



వీరభద్రం , బహుజన కులాల సమన్వయకర్త కత్తి నెహ్రూ గౌడ్, అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . నీ త్యాగం వృధా కాదని అన్నారు . ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ , వంశరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం వెంకన్న , ఖమ్మం గర్జన బహుజన కులాల జేఏసీ సలహాదారులు గౌరవరపు డేవిడ్ రాజ్ , చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటుక లాలత , జానపద కళాకారులు పమ్మి రవి , పాగి వెంకన్న పడిశాల వెంకన్న , టీఎంహెచ్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లిగుండ్ల ముత్తయ్య , ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ తంబర్ల వెంకట్ కర్ణ ఖమ్మం నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ సర్పంచులు ఏకగ్రీవం

**-.ఖమ్మం రూరల్ మండలం**

**-ఆదర్శవంతమైన గ్రామాలుగా దారేడు, పల్లెగూడెం**

**-సిపిఐ అభ్యర్థులు విజయకేతనం**

**-పోలింగ్కు ముందే విజయం ధూమ్ ధూబి మోగించిన దారేడు, పల్లెగూడెం**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన కొన్ని రోజులకే కీలక పరిణామం చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచుల ను ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. మండలం లోని దారేడు, పల్లెగూడెం గ్రామం . మండలంలోని దారేడు పంచాయతీ సర్పంచ్ గా వెంకటేశ్వర్లు, పల్లెగూడెం సర్పంచ్ గా జ్యోత్స్నలు ఏకగ్రీవమయ్యాయి. మండలంలోనే రెండు సిపిఐ ఏకగ్రీవ పంచాయతీగా దారేడు, పల్లెగూడెం పంచాయతీ నిలిచింది. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచులు పేర్కొన్నారు. ఖమ్మం



రూరల్ మండలం సిపిఐ పార్టీ తన సత్తాను స్థానిక పంచాయతీల సాక్షిగా నిలబెట్టుకుంది. అధికార పార్టీకి సైతం దక్కని గౌరవాన్ని దక్కించుకుంది. తమ కంచుకోటలైన దారేడు, పల్లెగూడెం పోలింగ్కు ముందే సిపిఐ కైవసం చేసుకుంది. సిపిఐ జిల్లా పార్టీ, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ తో పాటు సిపిఐ అగ్రస్థాయి నాయకత్వం చూపించిన చొరవ ఈ విజయానికి ఎర్ర మాలలను అందించింది. సిపిఐ ఏకగ్రీవంగా సాధించిన ఘనత సిపిఐ శ్రేణులలో జోష్ పెంచింది. ఇదే జోష్ను పంచాయతీలలో పోటీ చేసే సిపిఐ అభ్యర్థుల గెలుపును ముద్దాడేందుకు బాటలు పరిచింది.

# ఆకాశమే హద్దుగా ఎదగండి -ఉన్నత శిఖరాలను అధిరోహించండి

## -జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



బాలికలు మంచి చదువులతో పాటు అన్య రంగాలలో రాణిస్తూ ఆకాశమే హద్దుగా ఎదిగి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని పిలుపునిచ్చారు. Pipe Band Girls కేటగిరి లో రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్- వైరా కి చెందిన బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా వారిని అభినందిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన బాలికల టీమును మరియు వారికి సారథ్యం వహించిన ఆయా ఒకేషనల్ టీచర్స్ మరియు వైరా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మరియు సెక్టోరల్ అధికారుల బృందం పెసర ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ, రూబీ, ప్రవీణ్ కుమార్ లు అభినందించారు. ఈ గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులు డిసెంబర్ 11 12 తేదీలలో సౌత్ జోన్ స్థాయిలో జరిగే పోటీలకు హాజరవబోతున్నారు.



# ఈశ్వర చారి మృతి బాధాకరం: ఆర్జేసీ కృష్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం ఈశ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం బాధాకరమని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్ల పట్ల అనుసరిస్తున్న వైఖరి పట్ల ఆందోళన చెందిన ఈ శ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని అన్నారు. బీసీలు ఎవరూ క్షణికావేశానికి లోనుకావద్దని కోరారు. పోరాటాల ద్వారా రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్ లో ఇటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి తో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా చట్టసభల్లో బీసీ ల రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా పార్టీలు కృషి చేయాలని కోరారు. లేని యెడల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, కూరాకుల నాగభూషణం, కత్తి నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ కె. సురేష్ బాబుకు పోలీస్ కమిషనర్ అభినందించారు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అల్ట్రా రన్నర్స్ కోసం నిర్వహించే 12 గంటలు సోలో రన్ లో భాగంగా నవంబర్ 29 నుండి 30 వరకు హైదరాబాద్ లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన రన్ లో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె. సురేష్ బాబు పాల్గొన్నారు. మొత్తం 400 మీటర్స్ ట్రాక్ పైన 254 రౌండ్స్ (101.6 కిలోమీటర్లు) రన్ పూర్తి చేసి 3వ స్థానంలో నిలిచారు.. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కానిస్టేబుల్ ను అభినందించారు.

# అవినీతి నిర్మూలన వారోత్సవం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఖమ్మంలోని కవితా కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఖమ్మం డీఎస్పీ శ్రీ వై. రమేష్ పాల్గొని విద్యార్థులకు అవినీతి ప్రభావం, దాన్ని నిరోధించడంలో ప్రజల పాత్ర, పారదర్శకత ప్రాముఖ్యత గురించి వివరించారు. డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ, “అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలి. విద్యార్థులు అవగాహనతో ముందుకు వస్తే సమాజంలో మంచి మార్పు తీసుకురాగలరు” అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సిబ్బంది కూడా పాల్గొని విద్యార్థులకు అవినీతి నివేదన విధానం, హెల్ప్‌లైన్ వివరాలు, అవినీతిని గుర్తించే పద్ధతులు వంటి అంశాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలి...కేవీపీఎస్





**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ అన్నారు.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని ఎం.వెంకటాయపాలెం, నాయుడుపేట,పోలేపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ,చింతపల్లి,మద్దులపల్లి,అరేంపుల గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంవీ. పాలెం లోని పీహెచ్సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలలో పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ...అంబేద్కర్ రాజ్యాంగం రాయకపోతే ఈ దేశంలోని దళితుల,గిరిజనుల,అట్టడుగు వర్గాల పరిస్థితి వర్ణనాతీతమన్నారు. అగ్రకుల మనువాదులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన తన జీవితంలో ధైర్యం కోల్పోకుండా ఆత్మస్థైర్యంతో ఎదుర్కొన్న ధీరుడు అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ కలలు కన్నా దేశం కోసం నేటి యువత కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు,సహాయ కార్యదర్శి వెలుతురు పుల్లారావు,నాయకులు ఏపూరి వర కుమార్,గుర్రం మాధవరావు, ఐలపోగు రామనాథం,కొమ్ము తిరపయ్య,జాల లింగయ్య,గుర్రం ఉపేందర్,మునగాల లాలయ్య,నూకల బాలరాజు, నందిపాటి లక్ష్మణ్, వెంకన్న,నాగరాజు,చిరంజీవి,వెంకన్న, దండుగుల ఉపేందర్, చీకటి దర్గయ్య,క్రాంతి,లక్ష్మీపతి,శేఖర్,మహేష్, మహమ్మద్ గఫర్ పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ మాలోతు రాధాకృష్ణ

**- మాలోతు రాధా కృష్ణ ఏకగ్రీవం.**

**- 45 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పాగా**

**- మొదటి రోజు నుండి ఇచ్చిన హామీలకు శ్రీకారం**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

గంగాదేవిపాడు సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయ్యింది. కాంగ్రెస్ అభ్యర్థి గంగదేవి పాడులో రాధాకృష్ణ ఎన్నిక చరిత్రను తిరగరాసింది. పంచాయితీ సర్పంచ్ పోటీకి మాలోతు రాధాకృష్ణ, అతని భార్య నామినేషన్లు దాఖలు కావడంతో సర్పంచ్ పదవి ఏకగ్రీవమై కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మాలోతు రాధాకృష్ణ పంచాయతీ సర్పంచ్ పదవి లాంచనమయింది. పెనుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రెండున్నర దశాబ్దం అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ పదవి వరించింది. అయితే 1979 సంవత్సరం ఎస్టి సర్పంచ్ అభ్యర్థి భానోతు పంతులు, ఉప సర్పంచ్ గా కాకా వెంకటేశ్వర్లుఏకగ్రీవం అయ్యారు. 45 సంవత్సరాలు తరువాత ఆరు పర్యాయాలు ఎన్నికల జరిగి టిడిపి, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందుతూ వచ్చారు. నాడు ఎస్టి అభ్యర్థి ఏకగ్రీవం కాగా 2025 పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎస్ టి అభ్యర్థి రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు నేతృత్వంలో రాజకీయ వ్యూహాలతో ప్రతిపక్ష పార్టీలను మెప్పించి గంగాదేవిపాడులో ఎన్నికను ఏకగ్రీవం చేసి సర్పంచ్ గా మాలోతు రాధాకృష్ణ ఎన్నిక అయ్యారు. ఎన్నిక అయిన వెంటనే గ్రామ సేవకి శ్రీకారం చుట్టారు సర్పంచ్ రాధ కృష్ణ. ఒక గ్రామస్తుడికి ఇంటిని నిర్మించి ఇస్తామన్నా ఇచ్చిన మాట ప్రకారం ఇంటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గ్రామస్తుడి ఇంటిని, ఇంటి స్థలాన్ని పరిశీలించి త్వరలో ఇంటి నిర్మాణం చేపడతామని గ్రామ పెద్దల సమక్షంలో తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజమయి, రాష్ట్ర నేత మట్ట దయానంద్ సహకారంతో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి ప్రభుత్వం ద్వారా అంతే సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి మండలంలోనే ఉత్తమ గ్రామంగా నిలబెడతానని సర్పంచ్ రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధాకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కనగాల సురేష్ బాబు, బానోతు జగన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నల్లమల్ల కీర్తి చౌదరి ఏకగ్రీవం

## -పార్టీలకతీత నిర్ణయం కాంగ్రెస్ అభ్యర్థికే సంపూర్ణ మద్దతు.

**తిరుమలాయపాలెం, సూర్యా మేజర్:-**



తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. రెండో విడతలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో నామినేషన్లు పరిశీలించగా కాంగ్రెస్ అభ్యర్థి నల్లమల్ల కీర్తి చౌదరి ఒక్కరే బరిలో నిలవడంతో పోటీ లేకుండానే ఎన్నిక పూర్తయింది. జనరల్ మహిళ కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలను పక్కనబెట్టి గ్రామాభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని ఒకే నిర్ణయానికి రావడం విశేషంగా మారింది. ఈ ఏకగ్రీవానికి కాంగ్రెస్ బిఆర్ఎస్,సీపీఐ , సిపిఐ ఎంఎల్ పార్టీలు ప్రముఖ పాత్ర పోషించినట్టు గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే చర్చా వేదికపైకి తీసుకొచ్చిఅన్ని అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని నెలకొల్పారు. దీంతో పంచాయతీలో శాంతియుత వాతావరణం నెలకొనడమే కాక, పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే మార్గం సుగమమైంది.ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమల్ల కీర్తి చౌదరి గ్రామ పెద్దలు అభినందించారు. ఎర్రగడ్డ అభివృద్ధి దిశగా ఇది శుభ సూచికమని గ్రామస్థులు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరిసింది..సర్పంచ్తో కలిసి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్న వార్డు సభ్యులు కూడా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచారు.మొదటి వార్డు సభ్యుడు -గడ్డి కొప్పుల సుధాకర్, రెండవ వార్డు సభ్యుడు -పొట్ల సతీష్, మూడవ వార్డు సభ్యుడు -పాలకుర్తి వీరస్వామి, నాల్గవ వార్డు సభ్యురాలు - గోవింద నాగమణి, ఐదవ వార్డు సభ్యురాలు- చీమ వీరమ్మ, ఆరవ వార్డు సభ్యురాలు - వంగూరి కవిత, ఏడవ వార్డు సభ్యుడు -దేవరకొండ నాగేశ్వరరావు, ఎనిమిదవ వార్డు సభ్యురాలు - గుంటేటి సుప్రియగ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నుకోబడిన నల్లమల్ల కీర్తి చౌదరి నాయకత్వంలో ఎర్రగడ్డ గ్రామం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని గ్రామస్థులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు

# చింతనిప్పు సుధాకర్ "దశదిన" కార్యక్రమంలో పాల్గొన్న:-విశ్రాంత ఉద్యోగులు

**వైరా సూర్య ఆర్సి ః**



చింతనిప్పు సుధాకర్ దశదిన కార్యక్రమానికి హాజరై వారికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు చల్లా కృష్ణారావు. మాచర్ల జయశంకర్ ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారులు టీ వీ కృష్ణయ్య సూరి. శీలం పిచ్చి రెడ్డి. ఆనందం సాయిబాబు. శ్రీరామనేని చంద్రశేఖర్. సిహెచ్ఎస్ వి ప్రసాద్. మల్లెంపాటి ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో రెండు ఇళ్లలో చోరీ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



మండల కేంద్రంలో శుక్రవారం రెండు ఇళ్లలో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే... రైల్వే విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గల రైల్వే ఉద్యోగి పెద్దపంగు అశోక్ కుమార్, విశ్రాంత రైల్వే ఉద్యోగి చింతల కొండలరావు లు తమ కుటుంబాలతో వేరే ప్రాంతాలలో ఉన్న బంధువుల ఇళ్లకు వెళ్లారు. ఇళ్లకు తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన అగంతకులు తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి ప్రవేశించారు. అశోక్ కుమార్ ఇంట్లో ఉన్న బీరువా నుంచి సుమారు తులం బంగారం, 12 తులాల వెండి ఆభరణాలు అపహరించారు. కొండలరావు ఇంట్లో కూడా బీరువా నుంచి వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్ఐ పొదిల వెంకన్న కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# పల్లెగూడెం-దారేడు సిపిఐ శాఖలకు అభినందనలు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





పల్లెగూడెం-దారేడులను ఏకగ్రీవ పంచాయతీలుగా ఎన్నుకోవడంలో సిపిఐ శాఖలు చూపిన చొరవపై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ శనివారం ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లుగా ఎన్నికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పడమటి తండాలో నాలుగు వార్డులు సిపిఐ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అక్కడి సిపిఐ శాఖను సైతం అభినందించారు. ఏకగ్రీవం కావడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరు నియోజకవర్గం లింగ వెంకట నారాయణ, సిపిఐ జిల్లా పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఏకగ్రీవానికి సహకరించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే జోష్ తో సిపిఐ పోటీ చేస్తున్న గ్రామాలలో శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఏకగ్రీవానికి పావులు కదుపుతున్న నేతలు

**-పెనుబల్లి మండలంలో భారీగా నామినేషన్లు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో భారీగా నామీనేషన్ లు ధాఖలు అయ్యాయి. ఒక పంచాయతి ఏకగ్రీవం అయింది. ఏకగ్రీవం డిసెంబర్ 17 న మూడో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో భారీగా సర్పంచ్ పదవులకు వార్డు సభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలో మొత్తం 32 పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా అందులో గంగాదేవి పాడు గ్రామపంచాయతీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది మిగిలిన 31 పంచాయతీలు ఎన్నికలు జరగనున్నాయి. 32 పంచాయతీలకుగాను 158 మంది అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. 32 పంచాయతీలకు గాను మొత్తం 298 వార్డులకు 680 నామినేషన్ లో దాఖలు అయ్యాయి. ఈనెల ఎనిమిదో తారీకున ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత ఎంతమంది అభ్యర్థులు రంగంలో ఉంటారనేది తేలనుంది. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ మండలంలోని కొన్ని పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించి ఏకగ్రీవం జరిగేలా పావులు కదుపుతున్నారు. బుజ్జగింపులు బతిమిలాటలతో బంధుత్వాలు స్నేహాలతో సంబంధాలు ఏర్పరచుకొని గ్రామాల అభివృద్ధి జరిగేలా ఏకగ్రీవం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా గంగాదే విపాడు పంచాయతీని ఏకగ్రీ వం చేయటంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

అదే వరవడితో పలు పంచాయతీలు ఏకగ్రీవం చేసేందుకు చర్చోప చర్చలు జరుపుతున్నారు. గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయితే ప్రత్యేక నిధులు వస్తాయని గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

# ముగిసిన ఉడాన్ క్రీడోత్సవాలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





విద్యార్థులు విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలి శ్రీ చైతన్య విద్యాసంస్థలచైర్మన్ మలెంపాటి శ్రీధర్ అన్నారు.స్థానిక పుట్ట కోట రోడ్డు నందు గల శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ క్యాంపస్‌లో మూడు రోజులపాటు జరిగిన క్రీడా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆరు ప్యూచర్ పాత్ వేస్ అనే ప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ విద్యా విధానం రూపొందించబడిందని, ఇది విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపకరిస్తుందని, మంచి ఇంగ్లీష్ కమ్యూనికేషన్ తో ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థి నిలదొక్కుకునే విధంగా మా పాఠశాల కరికులం డిజైన్ చేసి ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ఆర్టు గ్యాలరీ ఎంతోగానో ఆకట్టుకుంది. విద్యార్థులు కరాటి, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ మరియు 100 మీటర్స్ రన్నింగ్, ఫుట్ బాల్, క్రికెట్ వంటి అవుట్డోర్ గేమ్స్ లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం. చేతన్ మాథూర్, పాఠశాల ప్రిన్సిపల్ జయసుధ, ఒలంపియాడ్ ప్రిన్సిపల్ టి. ఎల్. ఎన్. శర్మ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసిన యాజమాన్యానికి కృతజ్ఞతలు వ్యక్తంచేశారు,

# యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దు..


**-బీసీ మహిళా జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ షర్మిళ సంపత్..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

విలువైన నిండు ప్రాణాలను బలి చేసుకోవద్దని, యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని బిసి జాతీయ సంఘం మహిళా విభాగ అధ్యక్షురాలు డాక్టర్ నెల్లూరి షర్మిళ సంపత్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు జరగడంలో అడ్డుపడుతున్న వారికి యావత్ బీసీ సమాజం ఐక్య ఉద్యమాలు చేసి సాధన దిశగా కృషి చేస్తుందని, ఆమె అన్నారు. రిజర్వేషన్ అంశంలో సాయి ఈశ్వర్ యువకుడు మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరం అని ఆమె విచార వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృత్తం కాకూడదని, యువత తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆమె అన్నారు. 42% బిసి రిజర్వేషన్ అంశంలో యువత క్షణికావేశానికి లోను కావద్దని, జాతీయ సంఘం పెద్దలు వాటి సాధనకోసం ఉద్యమాలు చేస్తారని, ఆ ఉద్యమాలలో తాను కూడా భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఆత్మబలిదానం వల్ల వారి కుటుంబం, తల్లిదండ్రులను మనోవేదనకు గురి అవుతారని, అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి, విఎం బంజర్ గ్రామాలలోని అంబేత్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు అర్పించారు. సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం జోషి ( జోసెఫ్), డాక్టర్ అనంత్, ఆప్తమాలిక్ మద్దెల సురేష్, పానెం నాగేశ్వరరావు, పాగా సురేష్, వేము సీతయ్య, అభిషేక్, మద్దెల జోజి, బాలకృష్ణ, గాదం బాబు, కోటేశ్వరరావు, రాజేష్ , కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన..

**సింగరేణి సూర్య మేజర్**



సింగరేణి(కారేపల్లి డిశంబర్6)మండల కేంద్రంలోని బిసి కాలనీ దగ్గర సాయిబాబా ఆలయంలో మకర జ్యోతి పీఠం వద్ద శనివారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రానికి చెందిన సాయి బాలాజీ బ్రిక్స్ అధినేత వంశీకృష్ణ యాదవ్, పావని దంపతుల ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వాములు గొడుగు శ్రీనివాసరావు,కేశగాని బాలకృష్ణ,మేకల సతీష్, స్మైల్ ఇంటర్నెట్ అనిల్, సమ్మయ్య,సాయి బాలాజీ హెూటల్ యజమాని కన్నె స్వామి మారబోయిన రామచంద్రయ్య స్వాముల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ..అయ్యప్ప మాల ధారణలో ఉన్న స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం మహా ప్రసాదంగా వర్ణించారు.

# బీసీ బిడ్డ సాయి ఆత్మహత్య బాధాకరం

**- బీజేపీ బి ఆర్ ఎస్ డ్రామాల్తో బీసీ బిడ్డ ఆత్మహత్య**

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

సంగారెడ్డి జిల్లా కు చెందిన సాయి ఈశ్వర్ ఆత్మహత్య బాధాకరం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ విచారం వ్యక్తం చేశారు. సాయి ఈశ్వర్ ది ఆత్మహత్య కాదని మోడీ కేసీఆర్ కలిసి చేసిన హత్య అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేసిందని కానీ బిజెపి బీర్ఎస్ కలిపి వాటిని భగ్నం చేశాయని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రపతి బిల్లును ఆమోదించకుండా అడ్డుపడిందని రాష్ట్రంలో ఉన్న బి.ఆర్ఎస్ కోర్టులో కేసులు వేసి రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుపడిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ లు అందుబాటులో కి వస్తే విద్య, ఉద్యోగం రాజకీయ రంగాల్లో తమ వాటా తమకు దక్కుతుందని ఎంతో ఆశగా ఉన్న బీసీ లకు బీజేపీ బీఆర్ఎస్ కుట్ర పన్ని రిజర్వేషన్ అమలు కాకుండా చేయడం జరిగిందని తెలియజేశారు .ఆ రెండు పార్టీలకు బీసీల ఉసురు తగలక మానదని అన్నారు.

# విఎం బంజర్ కూటమి అభ్యర్థిగా రాజబాబు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వియం బంజర గ్రామపంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా భూక్య రాజబాబు ఆఖరి రోజున నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బలపర్చిన అభ్యర్థి భూక్యా ప్రసాద్ కి పోటీగా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా బిఆర్ఎస్, టిడిపి, బిజెపి, కూటమి అభ్యర్థిగా పంచాయతీ బరిలో నిలిచారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, జనసేన, సిపిఎం పార్టీల నాయకులతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకుల మద్దతుతో ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి రాజబాబు తో పాటు 10 వార్డు మెంబర్ల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

# శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో పద్మావతి దేవి రూపేన పూజలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 6 :**



మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పీ క్రాస్ రోడ్డు తిరువూరు రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీ మారెమ్మ అమ్మ వారి ఆలయంలో మూడవ రోజు తిరునాళ్ల మహెూత్సవంలో భాగంగా శనివారం శ్రీ పద్మావతి దేవి రూపేన పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు కుంకుమాభిషేకం పూజలు జరుపుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు అనంతరం వారు తీర్థప్రసాదాలను సేకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్' హయాంలోనే పల్లెల అభివృద్ధి..మాజీ మంత్రి పువ్వాడ..

**-గత రెండేళ్లుగా పల్లెల్లో కుంటుపడిన పాలన..**

**-2028 ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**

**-బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి...**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ పంగిడి, ఈర్లపూడి,రాంక్యా తండా, బద్యతండా ,పరికలబోడు తండా, జింకలతండా ,మంచుకొండ, బూడిదంపాడు, పువ్వాడ నగర్,శివాయిగూడెం పంచాయి తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు తీసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు.చెరువుల పునరుద్ధరీకరించి భూగర్భజలాలను పెంపొందించారని, ప్రతి పల్లెకు ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి అందమైన పూలమొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకవచ్చారన్నారు.



మిషన్ భగీరథ పథకం తీసుకవచ్చి ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మంచినీళ్లు అందించిన ఘనత కేసీఆర్ గారికే దక్కిందన్నారు.ప్రతి పల్లెకు రోడ్ల నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందనే విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం కాంగ్రేస్ అధికారంలోకి వచ్చాక రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా అగిపోవడంతో ప్రజలు అనేక ఇబందులు పడుతున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆసమర్థ పాలన నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా వెనుకబడి పోయిందని ఆవేదన చెందారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, అందుకు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని పువ్వాడ అజయ్ కుమార్ పిలపునిచ్చారు. ఈ కార్యక్ర ˊమంలో మండల అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్,మాజీ సుడా





చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పోరేటర్ జ్యోతిరెడ్డి,మాటేటి నాగేశ్వర రావు,రాజేష్, నాయకులు రవిప్రకాష్, మందడపు నరసింహారావు, మాధవరావు లక్ష్మణ్ నాయక్, భాస్కర్,మాజీ సర్పంచులు ప్రదీప్,రవి లత ,మోతిలాల్,పాండు, వెంకటప్పారావు, మోహనరావు, వెంకటేశ్వర్లు నరసింహారావు,నంద పాల్గొన్నారు.









# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నాగండ్ల దీపక్ చౌదరి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టాలు తెలుసుకుంటున్నా నాయకుడు నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగ%శీ%డ్ల దీపక్ చౌదరి అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసే నాయకులకు కార్యకర్తలకు కలుసుకుంటున్నా ఈరోజు 44 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీ సైనికుడు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ దీపక్ చౌదరి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు ఎండి ఫజల్ ఇంటికి వచ్చినారు. ఎండి ఫజల్ డి వెంకట్రావు నాయక్, ఎదురుగా వెళ్లి దీపక్ చౌదరి కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనారు. దీపక్ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్న ముఖ్యపాత్ర పోషించేది పోలింగ్ బూత్ ఏజెంట్ వారు డివిజన్లో పనిచేసే కార్యకర్తలుఅని నాయకులు వారు సేవలు మరువలేమని ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి కష్టం రాకుండా వారాన్ని అని విధాలుగా సహాయ సహకారాలు నాకు స్వాగతం పలికిన ప్రతి వారికి ఒకవేళ అందుబాటులో లేనివాళ్లు మన కార్యకర్తలకు నాయకులకు అందరికీ నా సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటదని ఈ సందర్భంగా దీపక్ చౌదరి గ అన్నారు.

ఆ విధంగా కార్యకర్తల ఉద్దేశం మాట్లాడారు ఐ ఎన్ యు సి కార్మిక నాయకుడు మోహన్ నాయుడు మాట్లాడుతూ పంచాయతీ ఎలక్షన్ అయిపోయిన తర్వాత మన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ చౌదరి వారి ప్రమాణ స్వీకారం కి అన్ని డివిజన్లో కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి ఫజల్ గారు వెంకట్రావు నాయక్ వారిద్దరూ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఏ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేయని విధంగా దీపక్ చౌదరి ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్రంలో గొప్పగా చెప్పుకునే విధంగా ప్రమాణస్వీకారం ఆ విధంగా ఉంటుందని ఒక్క 20 సంవత్సరాలు గుర్తుంచుకో విధంగా చేస్తామని మాటిచ్చారు ఎండి ఫజల్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పోలింగ్ బూత్ ఏజెంట్ ఉడుతా ప్రియాంక గారు న్యాయవాది దుర్గ గారు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు బాలాజీ నాయక్ గారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ ఫరీద, మాజీ కౌన్సిలర్ ఎండి మజీద్, షాది ఖానా, సభ్యులు ఎస్కే జహీర్ గారు సిపిఐ పార్టీ డి శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ పీటర్ వెంకన్న మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

## -కారేపల్లిలో ఘనంగా నిర్వహించిన నాయకులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్6)సింగరేణి గ్రామంలో ఉన్న అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి గ్రామ మండల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ మరియు వివిధ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల సంఘాలు నాయకులు వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ..బడుగు బలహీన సబండ వర్గాలకు రాజ్యాంగం ద్వారా ఫలాలను అందించిన మహనీయుడు తను రాసిన రాజ్యాంగం ద్వారా పాలాలను మన దేశ మే కాకుండా ఇతర దేశాలకు కూడా ఆదర్శం అన్నారు ప్రపంచ దేశాలు మన దేశం రాజ్యాంగం వైపు చూస్తున్నారు అంతటి మహామూర్తికి నివాళులు సూచటం మనకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు సోమందల నాగరాజు కార్యదర్శి ఆదర్ల రామారావు జిలకర వెంకటాద్రి కొమ్ము ఉపేందర్ తొగర శ్రీను నందనూరి సురేష్ తడికమల్ల నరేష్ రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు శంకరు రావు మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు కుల పెద్దలు ఆదేర్ల అంజయ్య చెవుల శ్రీనివాసరావు పొక్కిలి యుగంధర్ సోమందుల రాములు ఆదెర్ల వీరస్వామి చెవుల చందు సంఘం నాగయ్య తలారి అనిల్ ఆదెర్ల నాగరాజు మహిళా నాయకురాలు పప్పుల నిర్మల తొగర లింగమ్మ బొందల సుష్మ నాయకులు మేదరి వీర ప్రతాప్ ఇమ్మడి తిరుపతిరావు షేక్ గౌసుద్దీన్ బానోత్ రామ్మూర్తి నాయక్ భీముడు తాజుద్దీన్ యాకూబ్ అలీ పాత్రికేయ మిత్రులు తేల శ్రీనివాసరావు పలికా శ్రీనివాసరావు తడికమల్లనరేష్ పిట్టల నాగరాజు దైద జగదీష్ చెవుల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



"ప్రపంచ మేధావికి ఘన నివాళులు"

- పాల్వంచ పట్టణంలో ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు.

12లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 07 డిసెంబర్ 2025

# హంగామాగా" గుమ్మడి నరసయ్య" బయోపిక్ సినిమా ప్రారంభం

- ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్ పై చిత్ర నిర్మాణం
- పెద్దమ్మ తల్లి దీవెనలు అందుకున్న రీల్ స్టార్, రియల్ స్టార్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి...

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్ గుమ్మడి నరసయ్య సినీ పూజా కార్యక్రమం హెచ్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ మరియు గుమ్మడి నరసయ్యలు చేతుల మీదగా అంబేద్కర్ కు పూలమాల వేశారు. అనంతరం పట్టణ ప్రజల మధ్యలో భారీ ర్యాలీతో పెద్దమ్మ తల్లి గుడి చేరారు. నల్ల సురేష్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తో కలిసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. మిగతా 8లో








## ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డిఎస్పీ రెహమాన్
- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ

**కొత్తగూడెం క్రైమ్ సూర్య మేజర్ న్యూస్**

ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ రెహ మాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శనివారం చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను ని ర్వహించారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ కు ఓటర్లు హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివి జన్ పరిధిలోని అన్ని పోలిం గ్ కేంద్రాలలో పటిష్టమైన భద్ర తా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. మిగతా 8లో

## పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు ప్రశంసనీయం

- ఎస్పీ రోహిత్ రాజు
- జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా 63వ హోం గార్డ్స్ రైజింగ్ డే వేడుకలు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్**

పోలీసు శాఖలో హోం గార్డుల సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శని వారం 63వ హోం గార్డ్స్ రైజింగ్ డే వేడుకలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. వేడుకల ప్రారంభంలో ఎస్పీ శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమానికి శుభారంభం పలికారు. అనం తరం హోం గార్డ్స్ ప్లాటూన్స్ అం దించిన గౌరవ వందనాన్ని స్వీకరించి, పరేడ్‌లో పాల్గొన్న ఆరు ప్లాటూన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పోలీస్ శాఖలో ఒక ముఖ్య భాగమై, రోజువారీ విధులు, ఎన్నికల బందోబస్తు, వరదల వంటి అత్యవసర పరిస్థితుల్లో అత్యంత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు రక్షణ కల్పి స్తున్న హోం గార్డ్స్ సేవలు అనన్య సామాన్యమని అన్నారు. మిగతా 8లో



## ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్

**కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యాలు పూర్తిచేయడంలో బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. మిగతా 8లో





## మానే గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ ప్రచారం

10లో



## రాజ్యాంగం వలనే సమాన హక్కులు

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)**

సమాజంలోని ప్రతి వ్యక్తి సమానత్వం న్యాయం విద్య అభివృద్ధి పొందాలన్న మహోన్నత లక్ష్యంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం విద్య ఉపాధి ఆర్థికస్వావలంబన హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పోలీసుల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాపరులకు భిక్ష ఏర్పాటు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప పీఠం వద్ద శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం( భిక్ష ) ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బంది స్వయంగా వారే వంటావార్పు చేపట్టి, సుమారు 40 మంది అయ్యప్ప దీక్షాపరులకు అన్నప్రసాదాన్ని వడ్డించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులు దాతలైన పోలీస్ సిబ్బందికి ఆ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. దాతలు మాట్లాడుతూ అయ్యప్ప దీక్షాపరులకు ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, కార్తీక మాసం వచ్చిందంటే అయ్యప్పలు గ్రామంలో తిరుగుతుంటే సాక్షాత్తు ఆ అయ్యప్ప స్వామే దిగి వచ్చినట్టు అనిపిస్తుందని ఉద్వేగంగా తెలిపారు. ఈ భిక్ష కార్యక్రమంలో గురు స్వాములు గడ్డం నారాయణస్వామి, తౌడోజు సురేష్ స్వామి, వెలిశాల నరేష్ స్వామి, గుండెబోయిన నాగరాజు స్వామి, అయ్యప్ప దీక్షాపరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం, నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# హంగామాగా "గుమ్మడి నరసయ్య" బయోపిక్ సినిమా ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

హెచ్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుమ్మడి నరసయ్య సినీ పూజా కార్యక్రమంలో కథానాయకుడు శివరాజ్ కుమార్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నిర్మాత నల్ల సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే, గుమ్మడి నరసయ్య, సంగీత దర్శకులు, సినీ ప్రముఖులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు నిర్మాత నల్ల సురేష్ రెడ్డి మాట్లాడుతూ మా బ్యానర్ పై నిర్మించబడుతున్న తొలి చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని, మంచి కథతో , గొప్ప



నటీనటులతో గుమ్మడి నరసయ్య ప్రజల మనిషిగా, ఇప్పటికి ఎప్పటికీ ప్రజల్లోనే ఉంటారని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. తొలి సన్నివేశంలో ముఖ్యఅతిథిగా కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ సతీమణి గీత క్లాప్ కొట్టగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.సినీ షూటింగ్ షెడ్యూలు త్వరలో ప్రకటిస్తామని పాల్వంచ కిన్నెరసాని, ములుగు పలు ప్రాంతాల్లో ప్రారంభం కానున్నదన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, గుమ్మడి నరసయ్య కుమార్తె, సిపిఐ జిల్లా అధ్యక్షులు సాబీర్ పాషా, ఎన్ఎస్ఆర్ ఆర్గనైజర్స్, వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సందుబట్ల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యుగేందర్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# పోలీసు శాఖలో హోం గార్డుల సేవలు ప్రశంసనీయం

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులతో సమానంగా క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ శాఖ ప్రతిష్ఠను పెంచేలా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హోం గార్డ్స్ సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా త్వరలో పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు హోం గార్డ్స్ కు సన్మానం చేయగా, రైజింగ్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు, విధుల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సిబ్బందితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ నరసింహారావు తదితరులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. చివరగా ఏర్పాటు చేసిన అల్పాహారంలో ఎస్పీ పాల్గొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్పీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్, టూ టౌన్ ఇన్స్ పెక్టర్ ప్రతాప్, హోం గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా హోం గార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 2138.26 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగంలో 847.80 కోట్ల లక్ష్యానికి గాను 439.84 కోట్లు, విద్యా రుణాల్లో 6.96 కోట్లు, హౌసింగ్ లోన్లలో 10.84 కోట్లు, ఇతర రంగాల్లో 35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు. రైతుల రుణ రేన్యూవల్‌పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో మునగ సాగు విజయవంతంగా కొనసాగుతుందనీ, ఇప్పుడు రైతుల ఆర్థిక అభివృద్ధికి సమీకృత వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా తీసుకెళ్లే సమయం వచ్చిందని అన్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకం యూనిట్ల స్థాపనపై ఆయన వివరించి మాట్లాడుతూ ఒక్క చేపల పెంపకం యూనిట్ స్థాపనకు సుమారు రూ.4.5 లక్షలు ఖర్చవుతుందని, అందులో చేప పిల్లల కొనుగోలు, ఫీడ్, ట్యాంకులు,షెడ్, ఏరేషన్ పరికరాలు, నిర్వహణ సామగ్రి వంటి అంశాలు ఉంటాయని, ఆధునిక బయోఫ్లాక్ టెక్నాలజీ, పాండ్–బేస్ట్ మోడళ్లతో ఈ యూనిట్లు సంవత్సరం పొడవునా ఆదాయం అందిస్తాయని వివరించారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే ప్రతి 90–120 రోజులకు ఒక చక్రం పూర్తవుతూ, రైతులకు గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందని, పెట్టుబడి కొద్దికాలంలోనే తిరిగి వచ్చే అవకాశముందని తెలిపారు. కౌజు పిట్టల పెంపకంద్వారా నెలకు 10,000 ఆదాయం వస్తుందని, కూరగాయల సాగు వంటి యూనిట్లతో కలిపి చేపల పెంపకం చేస్తే రైతుల నెలవారీ ఆదాయం మరింత పెరగగలదన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చేపల పెంపకం రైతుల జీవన ప్రమాణాలను గణనీయంగా మార్చిన ఉదాహరణలను చూపిస్తూ, మన జిల్లాలో కూడా ఇదే మోడల్ అమలుచేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నచిన్న కారణాలతో రైతుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా




అభివృద్ధి కోసం రుణాల మంజూరు కీలకమని, అనవసర ఆటంకాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు బ్యాంకులు ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యూనిట్ల స్థాపనకు అనుమతి పొందిన దరఖాస్తులన్నీ మూడు రోజుల్లోగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ అధికారి గౌతమి, ఎల్.డిఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంక్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు నేతలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వేమురీ సాల్మన్ రాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. అంతేకాకుండా అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు మలిపెద్ది కమలాకర్ , కార్యదర్శి అబ్బూరి సునీల్, ప్రచార కార్యదర్శి చేనుమల్ల రామకృష్ణ, బుల్లెద్దు రవితేజ, జెట్టి రత్నం, యన్నం కృష్ణార్జున, సయ్యద్ బాషా, మండల అధ్యక్షులు గుర్రం బిక్ష పతి, గౌరవ సలహాదారులు పిజె జ్ఞాన సుందరం పాల్గొన్నారు.




## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి

- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి.
- డిఎస్పి రవీందర్ రెడ్డి

**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్)**
స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహక రించాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి కోరారు. శనివారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మద్యం, డబ్బుకు అమ్ముడుపోయి ఓటు హక్కును వినియో గించుకోవద్దని తెలిపారు. ఓటు వేసేటప్పుడు ఫోటోలు తీయడం నేరమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటే శ్వర్లు, ఎస్ఐ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)**
ఎస్, ఎస్ టీ, బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా మండలపరిధిలొని మందలపల్లి రింగ్ సెంటర్ లో శనివారం భారత స్వాతంత్ర సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత,దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి ఘన నివాళు



లర్పిం చారు. ఈ కార్యక్రమంలో తంబళ్ల రవి,కొలికపొగు కాంతారావు, బండారి సూర్యనారాయణ, చెన్నారావు,ప్రసాద్,వేణు తదితరులు పాల్గొన్నారు.






## చికెన్ అమ్ముతు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగడాల రమాదేవి

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )**
ఈనెల 14వ తేదీన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న పగడాల రమాదేవి రాంబాబు గ్రామపంచాయతీలోని గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ తన ఎన్నికల గుర్తు బేట్ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక చికెన్ షాప్ వద్ద చికెన్ అమ్ముతూ వినూత్నమైన రీతిలో ప్రచారం నిర్వహించారు.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు తెలియ జేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు తనతో పాటు వార్డు సభ్యులను కూడా గెలిపించి గ్రామపం చాయతీ అభివృద్ధికి సహకరించాలని అభ్యర్థి పగడాల రమాదేవి కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్

**- ఘనంగా నివాళులు అర్పించిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు**
**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**
అణగారిన, పేద వర్గాల ఆషా జ్యోతి బిఆర్ అంబేద్కర్ అని, ఆయన రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలన్నింటినీ నేటి పాలకులు తూచా తప్పకుండా అమలు పరిచిన నాడే అంబేద్కర్ కన్న కలలకు సార్ధకత చేకూరుతుందని ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ నేతలు అన్నారు. ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ సూచనల మేరకు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారా యణ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు,పట్టణ సీనియర్ నాయకులు,11వ వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి , మండల ప్రధాన కార్యదర్శి కే .రేణుక,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాల్ సింగ్, కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కదగండ్ల నారాయ ణమ్మ, పింకీ లోదు, రెహానా ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్లు సీనియర్ మహిళా నాయకురాళ్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, కడకంచి



పద్మ, చీమల సుజాత, వాంకుడోత్ తారా, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా, యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, చాంద్ పాషా, నీలం రాజ శేఖర్, పట్టణ నాయకులు కావేటి రమేష్,వార రమేష్ కందాల రఘువీరా రెడ్డి, బాసాని రాములు, మీర్జా బేగ్, గరికపాటి సంజీవరావు, మండల నాయకులు పూదూరి లక్ష్మీనారాయణ, గుంటేటి రామ సామి, వెన్నం కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 70 వ వర్ధంతి వేడుకలను శనివారం మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చా రు. పట్ట ణంలోని అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో అంబేద్క ర్ పోషించిన పాత్ర అపూర్వమని కొనియాడారు. ప్రతి భారత పౌరుడు తప్పని సరిగా రాజ్యాంగం గాన్ని చదవాలని, అంబేద్కర్ చూపిన మార్గం మనల్ని చైతన్యవంతమైన సమాజం వైపు నడిపిస్తుందని, ఆయన ఆశ యాలను ఆచరణలో పెట్టే బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొ న్నా రు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు ఇసంపల్లి నాగే శ్వరావు,గుగ్గిల నరసింహారావు, గద్దం రాంప్రసాద్, జి మధు, ఎస్ సుభాష్, రోహిత్ పాల్గొన్నారు.

## మా మద్దతు బచ్చల భారతి కే



**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి**
**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
మండలంలోని సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయితీలో టిడిపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతి గెలుపే ధ్యేయంగా పనిచే యాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి పిలుపుని చ్చారు. శనివారం ఆయన తమ సంపూర్ణ మద్దతును బచ్చల భారతి కే ప్రకటించారు.అలాగే రేణుక అక్షర మహిళా మండలి సభ్యులను కూడా బచ్చల భారతి గెలుపుని ఆకాంక్షిస్తూ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, ప్రతి మహిళ ముందుండి నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ సీనియర్ నాయకురాలు ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డబో యిన రేణుక దేరంగుల సుజాత,కన్నారపు వసంత, కన్నారపు శైలజ, బాడిస పార్వతి, సౌజన్య , కార్యకర్తలు పాల్గొన్నారు.



## గౌతమ్ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కు అంత్యక్రియలు

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**

మండలాపరిధిలోని మందలపల్లికి చెందిన నిరుపేద సుంకెల్లి వెంకటేశ్వరరావు (50) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా , దమ్మపేట మండలానికి చెందిన గౌతమ్ బుద్ధ సేవా సమితి సభ్యులు అంత్యక్రియలు చేపట్టారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాలడుగు అబ్బులు మాట్లాడుతూ మందలపల్లికి చెందిన అజీమ్ తన జీవన భృతి కోసం ఏర్పాటు చేసుకున్న చికెన్ షెడ్ లో అనాదలకు ,నిరుపేదలకు అంత్యక్రియలు చేయడానికి అవసరమైన సామాగ్రి , ఫీజర్ బాక్స్ లను సిద్దంగా ఉంచారని తెలిపారు. అదేవిధంగా వాటికి తన చికెన్ షెడ్ లో ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. అంత్యక్రియలు అనంతరం అవసరమైన భోజన సదుపాయాలు దాతలు దేవరపల్లి అజయ్ కుమార్ ,మందలపల్లికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా సేవచేయాలనుకునే వారు సంస్థ సభ్యులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు షేక్ అజీమ్ ,రొయ్యల కుమార్, గంగాధర శ్రీనివాస్ , షేక్ బుడే , తిమోతి ,జాను ,తెలంగాణ శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి..

**స్థానిక సంస్థల ఎన్నికల కోడ్‌పై గ్రామాల్లో అవగాహన**

**అశ్వరావుపేట అర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో భాగంగా అశ్వరావుపేట పరిధిలోని పలు గ్రామాల్లోఅశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు మరియు ఆయన సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా గ్రామాలను పర్యటించి,ఎన్నికల నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, శాంతి భద్రతలతో ఎన్నికలు జరగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ టి. యయాతి రాజు పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖీ సంభాషణ జరిపారు. ఎన్నికలు ఆచరణాత్మకంగా, నిజాయితీగా సాగేందుకు పోలీస్ విభాగం అన్ని ఏర్పాట్లు చేసిందని అధికారులు తెలిపారు.



# భద్రాచల పట్టణాన్ని అభివృద్ధి చేస్తాను..

**-బిజెపి, టిడిపి,జనసేన కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్**

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**



భద్రాచల పట్టణాన్ని అభివృద్ధి చేస్తాను.. నాదే బాధ్యత అని భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ అన్నారు.గ్రామ గ్రామపంచాయతీ వృద్ధే ఎజెండాగా పంచాయతీ ఎన్నికల్లో కలిసి బిజెపి టిడిపి జనసేన (కూటమిగా) పోటీ చేయాలని నిర్ణయించాయని ఆయన తెలిపారు.. కూటమి నాయకులతో కలసి భద్రాచలం ఐటిడిఏ రోడ్డు లో ఉన్న గ్రాండ్ ఇన్ గోదావరి ఫంక్షన్ హాల్ లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు..మన గ్రామ అభివృద్ధి –మన స్వపరిపాలన' నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపారు.భద్రాచలంలో పేరుకుపోయి ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, డంపింగ్ యార్డ్ సిసి రోడ్లు, గోదారి ముంపు విద్యుత్ దీపాలు, త్రాగునీరు, ఇంటి నిర్మాణానికి ఇసుక తక్కువ రేటుకే అంద చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి పరిష్కారానికై ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియజేశారు. భద్రాచలం పంచాయతీలో అవినీతి అక్రమాలను అడ్డుకుంటామని, సమగ్రాభివృద్ధే ఎజెండాగా పని చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. తమ కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు..సమావేశంలో పాల్గొన్న నాయకులు సమస్యల పరిష్కారం పై, ప్రజా అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు అండగా ఉంటామని, అలాగే భద్రాచలం వ్యాప్తంగా విద్యుదీకరణ, గోదావరి స్లూయిస్ల సమస్య పరిష్కరించేందుకు మా వంతుగా ప్రయత్నిస్తామన్నారు. దక్షిణ అయోధ్యగా విరజిల్లిన భద్రాచలం రామాలయ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని భద్రాచలం దేవస్థానంఅభివృద్ధి కోసం బిజెపి సర్కార్ రూ,96 కోట్ల నిధులు మంజూరు చేసిందని కానీ అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు.. కూటమి ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకొస్తుందని, అభివృద్ధి చేసి చూపిస్తుందని చెప్పారు.వార్డు మెంబర్ స్థానాలకు కూటమి నుండి పోటీలో నిలచిన వార్డు మెంబర్లను సైతం అన్ని స్థానాల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించా అలాగే సర్పంచ్ బరిలో ఉన్న నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు కుంజా ధర్మ,జిల్లా అధ్యక్షులు బైరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి సమన్వయకర్త ప్రముఖ న్యాయవాది కొడాలి శ్రీనివాస్, కురిచేటి రామచంద్రమూర్తి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**



భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వాహించారు. మండల కేంద్రం చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు.రాజ్యాంగం రూపకర్త,విద్యావేత్త అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంతొ దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారని,ఆయన రచించిన రాజ్యాంగ గ్రంథం ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడుతుందని నాయకులు పేర్కొన్నారు. అంబెద్కర్ అంటరానితనం,కుల వివక్షలపై అవిశ్రాంతంగా పోరాట చేసారని, దేశానికి అయన చేసిన సేవలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల నాయకులు దుద్దుకూరి సుమంత్, ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు, దారావత్ రాంబాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు ఏదులపురం గోపాలరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, నర్వినేని పుల్లారావు,రామిశెట్టి నాగేశ్వరరావు, పత్తిపాటి మోహన్, ఇల్లంగి సుందర్రావు, మంద బాబు, వెంకటప్పయ్య, వీరభద్రం, నాగయ్య, మంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా



**5 వ వార్డు అభ్యర్థి మానస**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

సమితి సింగారం పంచాయతీ పరిధిలోని 5 వ వార్డు మెంబర్ గా సిపిఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కొలపిన్ని మానస ప్రచారంలో దూసుకుపోతోంది. గౌను గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి ఆదరించాలని ఐదవ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది.తన పై నమ్మకం ఉంచి ఆదరిస్తే.. వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఆమెతో పాటు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , సీపీఐ పార్టీ నాయకులు జక్కుల రాజబాబు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూనవరంలో బీఆర్ఎస్ ప్రచార జోరు

**-ఊకంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

స్థానిక ఎన్నికల ప్రచారం జోరందుకుంది. పోటాపోటీగా ప్రచారంలో నాయకులు బిజీ గా వున్నారు.మండలంలోని కూనవరం పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సకిని అశ్విని బ్యాట్ గుర్తు ,10 వ వార్డు మెంబర్ పారపెల్లి రమేష్ స్టూలు గుర్తులకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఊకంటి ప్రభాకరరావు,బి ఆర్ ఎస్ నాయకులు కలగూర శంకర్ లు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# సిపిఎం అభ్యర్థి కొమరం సరోజ ఏకగ్రీవ ఎన్నిక

**తతత**




ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయతి 3వ వార్డు అభ్యర్థి గా పార్టీ సీనియర్ సభ్యులు కొమరం ముత్యాలు సతీమణి కొమరం సరోజ ఏకగ్రీవంగా ఎన్నిక అయింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా, మండల నాయకత్వం సరోజ ఎన్నిక ఏకగ్రీవం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎన్నికకు సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నిక అయినా కొమరం సరోజ కు అభినందలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, శాఖ కార్యదర్శి మాదారపు వెంకటేశ్వర్లు,వజ్జా సురేష్, ఎండీ అబ్బాస్, శీలం వెంకయ్య, పెంటే దర్గయ్య, మాణిక్యమ్మ లు అభినందనలు తెలియజేశారు.

# పూర్తయిన సర్పంచ్, వార్డు నామినేషన్ పత్రాల పరిశీలన

- సర్పంచ్ స్థానాలకు 124,వార్డు లకు 452 దరఖాస్తులు
- సర్పంచ్ అభ్యర్థుల దరఖాస్తు 124 కు ఆమోదం
- 4వార్డు సభ్యుల నామినేషన్ లు తిరస్కరణ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

రాష్ట్రంలో రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా జూలూరు పాడు మండలం మూడవ విడత లో నామినేషన్ స్వికరణ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది.శనివారం మండలం లోని ఆరు నామినేషన్ స్వికరణ కేంద్రాలకు కేటాయించిన ఎన్నికల రిటర్నిగ్ అధికారులు సర్పంచ్,వార్డు స్థానాలకు నామినేషన్ లు దాఖలు చేసిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు.మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీ లకు సర్పంచ్ ల స్థానానికి 124 మంది దరఖాస్తు చేసుకున్నారు.సర్పంచ్ కు నామినేషన్ సమర్పించిన దరఖాస్తులను ఎన్నికల రిటర్నిగ్ అధికారులు ఆమోదించారు.23 గ్రామపంచాయతీల్లో 188 వార్డులకు 452 దరఖాస్తులు సమర్పించారు.వాటిలో నాలుగు వార్డులకు సంబందించిన నామినేషన్ లు తిరస్కరణకు గురైయ్యాయని అధికారులు తెలిపారు.తిరస్కరణకు గురైన వార్డు సభ్యుల వివరాలను అధికారులు వెల్లడించారు.పడమటి నరసాపురం భూక్య సుజాత 7వ వార్డు,బేతాళపాడు గుగులోతు బేబీ 8 వ వార్డు,నునావత్ తులసి 8వ వార్డు,గాంధీనగర్ భూక్య పద్మ 6 వార్డు ల వారిగా తెలిపారు.నామినేషన్ దాఖలు చేసి అభ్యర్దులు వారు పోటీ చేస్తున్న సంబంధిత వార్డులో ఓటరు గా లేకపోవడంతొ తిరస్కరణకు గురైయ్యాయని పేర్కొన్నారు. 448 వార్డు అభ్యర్థుల నామినేషన్ లు అమోదించడం జరిగిందని ఎన్నికల రిటర్నిగ్ అధికారులు తెలిపారు.





# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్..

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని భద్రాచలం ఐటిఐ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో నడపబడుతున్న వికాసం పాఠశాల (చెవిటి, మూగ, రేచీకటి) బాల బాలికలకు చేతులు, కనుసైగల ద్వారా చదువుతోపాటు వారికి నచ్చిన క్రీడలల్లో వారికి ఉల్లాసాన్ని కలిగించడానికి క్రీడా వస్తువులు అందజేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం రోజున భద్రాచలం పట్టణంలోని వికాసం పాఠశాల మూగ, చెవిటి, రే చీకటి పిల్లలతో పీవో దంపతులు సరదాగా గడిపి రూ 60 వేల విలువగల క్రీడా సామాగ్రి టేబుల్ టెన్నిస్ సెట్, చెస్, క్యారం బోర్డ్, టెన్నికాయిట్ ఆట వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో స్థాపించారని, ఆ సమయంలో కరోనా ఉండడం వలన 2022 ఏప్రిల్ మాసంలో పాఠశాల ప్రారంభమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏ ఒక్క వికాసం పాఠశాలలో కూడా ఐటీడీఏ తరఫున ఆట వస్తువులు ఇవ్వడం జరగలేదని, ముఖ్యంగా టేబుల్ టెన్నిస్ క్రీడా సెట్టు రూ 46 వేల వ్యయంతో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని, మొట్టమొదటిసారి భద్రాచలం వికాసం స్కూల్లోనే టేబుల్ టెన్నిస్ క్రీడను ప్రారంభించడం జరిగిందని అన్నారు. వికాసం పాఠశాల అభివృద్ధి చేసి అధిక సంఖ్యలో బాల బాలికలను చేర్చుకోవడానికి నిధుల కోసం మోటాసంస్థ న్యూఢిల్లీకి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలలో పనిచేసే సిబ్బందికి విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం ఐటిడిఏ ద్వారా నిధులు సమకూరుస్తున్నామన్నారు. ఈ పాఠశాలల్లో 60 మంది బాలబాలికలు విద్య అ భ్యసిస్తున్నారని, ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు క్లాసులు నడుస్తున్నాయని అన్నారు. ఆడ పిల్లలు–38 మంది, మగ పిల్లలు–22 మంది,చెవిటి, మూగ కలిపి–48 మంది, రేచీకటి–12 మంది పిల్లలు ఉన్నారని ఆయన చెప్పారు..పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, ప్రియాంక, కృష్ణవేణి, అరుణ టీచర్లు ఉన్నారు..

# మానే గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ ప్రచారం

**భద్రాచలం ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం, గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, ఈ కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ పట్టణంలోని 15,17 వార్డులో ఎమ్మెల్సీ తాత మధు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ భద్రాచలం గ్రామ సర్పంచిగా అన్ని అర్హతలు ఉన్న మానే రామకృష్ణ గెలిచి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలకు సేవ చేసే వారిని ప్రజలు గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపకరించాయో ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల 11వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ కూటమిని గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు.




ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ,స్థానిక నాయకులు వార్డ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజవరంలో బిఆర్ఎస్ దూకుడు

-గులాబీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

**మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్)**



రామానుజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన మండారి సంధ్య ప్రచారం రోజురోజుకూ వేగం పుంజుకుంటోంది. మర్రిచెట్టు బజారులో శనివారం నిర్వహించిన విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమం గులాబీ తాకిడితో సందడి చేసింది.బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మండారి సంధ్యను గెలిపించాలని కోరుతూ గ్రామస్తులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువత, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. తమ బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి... అభివృద్ధి బాటలో రామానుజవరం గ్రామాన్ని ముందంజలో తీసుకెళ్లేందుకు మీ మద్దతు అత్యంత అవసరమని ప్రజలను కోరారు.గ్రామం అంతటా టిఆర్ఎస్ పాటలతో, నినాదాలతో .. గులాబీ జెండాలతో ప్రచార వాతావరణం వేడెక్కింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓటు అడుగుతూ మండారి సంధ్య ప్రచారం విస్తృత స్థాయిలో కొనసాగుతోంది.

# చదువు విలువ తెలిసిన మహోన్నత వ్యక్తి

- ఎక్సలెంట్స్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు

**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్)**




చదువు విలువ తెలిసిన మహోన్నత వ్యక్తి..ఎక్సలెంట్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు అఫ్జల్ భాష 70 వ జన్మదిన వేడుకలు ఏడూళ్ళ బయ్యారం ఎక్సలెంట్ భాష హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా , ఏడూళ్ళ బయ్యారం ఎక్సెలెంట్ భాషా హై స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ కేకు కట్ చేసి పాఠశాల పిల్లలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు అంకిత భావంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో ఏమి సాధించాలన్న విద్య ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్, యాకుబ్ షరీఫ్, ఎం.వి.నరసా రెడ్డి , నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే గ్రామ స్వరాజ్య సమస్త

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో పేద విద్యార్థులకు గ్రామ స్వరాజ్య సమస్త ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సోమేశ్వర్,ముత్తినేని మాట్లాడుతూ.. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాదు సమాజాన్ని మార్చే శక్తి అని అన్నారు విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి స్థాయికి ఎదిగితే మీ కుటుంబం గ్రామం ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు దూర ప్రయాణం వల్ల చదువు మానేయకూడదని అందుకే స్వరాజ్య సమస్త అవసరానికి చేరువ అవుతూ విద్యార్థుల కలలకు ఇందనంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వీరన్న, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు,పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరకపల్లి సుధాకర్, ప్రాజెక్టు డైరెక్టర్ దీకొండ దుష్యంతు, ఆఫీస్ ఇంచార్జ్ రవికుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ పెండకట్ల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శంభునిగూడెం సర్పంచ్‌గా తాటి సువార్త

- ఎన్నిక అధికారిక ప్రకటనే తరువాయి
- గ్రామ పంచాయతీకి నమోదైన ఏకైక సర్పంచ్ నామినేషన్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**



మండలంలోని శంభునిగూడెం గ్రామపంచాయతీ మహిళా సర్పంచ్ అభ్యర్థిగా తాటి సువార్త శుక్రవారం నామినేషన్ దాఖలు చేసారు.శంభునిగూడెం సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థిగా సువార్త ఎన్నికల బరిలో నిలిచారు.శనివారం ఎన్నికల రిటర్నిగ్ అధికారులు నామినేషన్ పత్రాల పరిశీలనలో శంభునిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నికల అధికారులు సువార్త పేరును అధికారికంగా ప్రకటించాల్సివుంది.



## డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

భారత రాజ్యాంగ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పిల్లలు డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు చిన్న రాష్ట్రాలు ఏర్పడుటకు ఆర్టికల్ 3 ద్వారా ఈరోజు తెలంగాణ ఏర్పడడానికి సానుకూలత ఏర్పర్చిన మహానుభావు లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు మరియు రాకేష్ , వెంకటేశులు, శ్రీకాంత్, ఈశ్వర్, సరీత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.





# "ప్రపంచ మేధావికి ఘన నివాళులు"

- పాల్వంచ పట్టణంలో ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు.

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఆయన విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో అఖిల భారత యస్సీ, యస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కాల్వ దేవదాసు, కాల్వ భాస్కర్, దాసరి నాగేశ్వరావు, కాల్వ ప్రకాష్, నూకల రంగారావు, జ్ఞానేశ్వర్ నాయక్, రజాక్, దాసరి యాకయ్య, ప్రసన్న, ఫారెస్ట్ శంకరన్న పాల్గొన్నారు.



### కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో

అంబేద్కర్ విగ్రహానిఠి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కొత్వాల శ్రీనివాసరావు, జాలే జానకిరెడ్డి, బరపటి వాసుదేవరావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, బద్దె కిషోర్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, డిష్ నాగేశ్వరావు, చంద్ పాషా, బావ్ సింగ్, సాంబయ్య, రత్నం, గుర్రం వెంకటరత్నం పాల్గొన్నారు.



### అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో

సీతారామపట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో శనగ వెంకటేశ్వర్లు, కాల్వ రామారావు,గండూరి శ్రీను,శనగ రామచందర్ రావు,బిల్లా స్రుజిత్, బొమ్మిడి ధర్మరాజు,బిల్లా శ్రీను పాల్గొన్నారు.

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

పాత పాల్వంచ లోని విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పంచారు. ఈ కార్యక్రమం లో బరగడి దేవదానం, వాసుమల్ల సుందర్ రావు, బండి వెంకటేశ్వర్లు, తంబళ్ల పిచ్చయ్య, తురక లక్ష్మయ్య, పెంకి శ్రీనివాసరావు, వల్లమల్ల వెంకటరత్నం,శెట్టి కమలాకర్,బర్ల వెంకటరత్నం, వల్లమల్ల ప్రసాద్, గోలి రాకేష్, వాసుమల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

### సీ. పీ. ఐ పార్టీ ఆధ్వర్యంలో

సీ. పీ. ఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లోని విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావ్, శనిగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరావు, డీ. చెన్నయ్య, కరీం, కోమటి శ్రీను, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

గుండాల మండలంలో న్యూ డెమోక్రసీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ(యం యల్ ) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సి పి ఐ(యం యల్) న్యూ డెమోక్రసీ గుండాల మండల నాయకులు, మాజీ ఎంపీపీ పెండకట్ల పెంటన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో 11 పంచాయతీలు ఉన్నాయని, అందులో 8 సర్పంచ్ స్థానాలలో 67 వార్డు స్థానాలలో న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థులు పోటీలో నిలిచారని అన్నారు. సాయనపల్లిలో తాము ఆదివాసి స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తున్నామని, మామ కన్నులో రాజకీయాల కతీతంగా స్వతంత్ర అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. సిపిఐ(యం యల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ బలపరుస్తూ పోటీలో ఉన్న రోళ్లగడ్డ పంచాయతీ అభ్యర్థి పునేం విజయ, లింగగూడెం పాయం నాగేశ్వర రావు, గుండాల కోరం సీతారాములు, పడుగోని గూడెం పర్షిక రవి,ముత్తాపురం గొగ్గల సౌజన్య, కాచినపల్లి జర్పుల కిషన్, శెట్టిపల్లి ఈర్ప రాజేష్,చెంబునిగూడెం వట్టం అశ్విని సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారని వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉద్యమమే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సి.పి.ఐ(యం.యల్) న్యూ డెమోక్రసీ కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే ఈ ప్రాంత ప్రజలను ఐక్యం చేసి సంఘటిత పరిచి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. ఈ పోరాట ఫలితమే పేద ప్రజలందరికీ నీ, నా అనే తేడా లేకుండా 5 నుంచి 20 ఎకరాల వరకు పోడు భూమిని సాధించి పెట్టిందని అన్నారు. ఈ భూమి కోసం కోటన్న, బాటన్న, కొండన్న నుంచి మొదలుకొని నేటి లింగన్న



వరకు వందలాదిమంది తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, తమ రక్తాన్ని చిందించారని అన్నారు. ఈ ప్రాంత పేద ప్రజల మౌలిక సమస్యల కోసం నిరంతరం పోరాడి అనేక సమస్యలను సాధించి ప్రజల మధ్య ఉండే తమ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు పునెం మంగన్న, పాయం యల్లన్న, ఈసం మంగమ్మ,గడ్డం లాలయ్య, ఆరెం నరేష్, బాణోత్ లాలు, యాసారపు వెంకన్న, ఈసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయులు గర్వంగా చెప్పుకునే వ్యక్తి బిఆర్ అంబేద్కర్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
భారత రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఏర్పాటుకు ఆర్టికల్ త్రీ ద్వారా సానుకూలత ఏర్పరచిన మాను భావులు బిఆర్ అంబేద్కర్ అని వారిని ప్రతీ భారతీయుడు గర్వంగా చెప్పుకునే నాయకుడని ప్రపంచ మేధావిగా పేరు పొందినప్పటికీ అప్పటి కాంగ్రెస్ మాత్రం అతడిని పక్కన పెట్టీ ఎన్నికలలో ఓడించి కక్ష తీర్చుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్,పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావు సింగ్, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోశం, ఉపేందర్, వీరస్వామి, లలిత్ కుమార్ పాసి, మండల పరికపల్లి రవి గౌడ్ , సుందరగిరి శ్రీను, తుంగ మహేష్, ఇమ్రాన్ పాషా సర్దార్, గౌస్మియా, సర్దార్, శ్రీకాంత్, శివ, పట్టణ నాయకురాలు మదా బి, బి.ఎస్ ఆర్, శ్రీకాంత్, హరికృష్ణ , గోల్డ్ ఇమ్రాన్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భావజాలమే మా కార్యచరణకు మార్గదర్శకం

**- కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్...**

**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావజాలమే మా కార్యచరణకు మార్గదర్శకం అని బిజెపి,టిడిపి, జనసేన కూటమి సర్పంచ్ అభ్యర్థి బానావత్ హరిచంద్ర నాయక్...రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, టీడీపీ–జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. అంబేద్కర్ రాజ్యాంగ దృష్టి దేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాది. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా సాధికారత మార్గాలను అనుసరించటం ప్రతి ప్రజా



ప్రతినిధి బాధ్యత. ప్రత్యేకించి దళితులు, గిరిజనులు, పేదలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అంబేద్కర్ భావజాలమే మా కార్యాచరణకు మార్గదర్శకం" అని తెలిపారు.అలాగే భద్రాచలంలో సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ–టీడీపీ–జనసేన నాయకులు కుంజా ధర్మా, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సులానగర్‌లో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సులానగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఉండేటి బసవయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి,రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమసమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. కార్యక్రమంలో మాలప్రోలు జయరాజు, ఉండేటి ఇర్మియ, రాస మల్ల నరసయ్య, కుమ్మరి కిరణ్ కుమార్, కుమ్మరి చౌదరి, బల్లెం



ఆనంద్, మాలపోలు రవి, భాస్కర్, రెడ్డి బోయిన వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



## బట్టి నందినీని సన్మానించిన ఎంఏ రజాక్

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ బట్టి నందినీని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎంఎ రజాక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసుల వెంకట్, వీరబాబు, రెహమాన్, మొగిలి పాక శ్రీనివాస్, పీకే కృష్ణ, కోటేశ్వరరావు, పాషా, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.**

## మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
ప్రపంచ మేధావి భరత రాజ్యంగా నిర్మత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ జయంతి ఉత్సవాలు మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సన్యాసి బస్తీలో జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అలుగోలు



రాజు, సూరి, సంతోష్, రాజేష్ విజయ్, వినేష్, వెంకన్న, హైతే శ్రీను, దీపు, మహేష్, సురేశ్ బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా బాలికల కబడ్డీ పోటీలో జిల్లా బాలికల కబడ్డీ జట్టుకు "తృతీయ స్థానం"

**అభినందించిన జిల్లా కలెక్టర్.. జీతీష్ వి పాటిల్**

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
నల్గొండ జిల్లా, హాలియాలో జరిగిన 51వ అంతర్ జిల్లాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది. విజయం సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ జీతీష్ పాటిల్ (IAS) అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో DYSO పరంధామ రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి K. స్వాతిముత్యం గారు, జిల్లా కోశాధికారి కూరాకుల



నరేష్ గారు, సీనియర్ క్రీడాకారులు ప్రముఖులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన మాదిగ మహిళ సమైక్య రాష్ట్ర కన్వీనర్ గాయత్రి**

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణాపరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ దండోరా మాదిగ మహిళ సమైక్య రాష్ట్ర కన్వీనర్ మాట్ల గాయత్రి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950 కంటే ముందు మహిళలకు ఏ రంగంలో కూడా ప్రాతినిధ్యం లేదని, 1950 జనవరి 26 నుండి భారతరాజ్యంగం అమలు పరిచిన నుండి నేటి వరకు అన్ని రంగాలలో మహిళలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. మాజీ దేశ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ, అలాగే రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము, మాజీ గవర్నర్స్ ప్రతిభా పాటిల్, సరోజినీ నాయుడు, మాజీ మహిళా ముఖ్యమంత్రులు మాయావతి, జయలలిత, మమతా బెనర్జీ, సుష్మా స్వరాజ్ వీరందరూ మహిళలు అయ్యుండి కూడా అత్యున్నత ఉన్నత పదవుల్లో ఉండడం అనేది డా"బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే అని వివరించారు.ఈ కార్యక్రమంలో ద్రాక్షరపు లక్ష్మీ, చంద్రకళ, హేమలత, దేవా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 69 వర్ధంతి

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-** బహుజన సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బహుజనసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ జంతువుల కంటే హీనంగా బ్రతికినటువంటి మనుషులకు మానవ హక్కులు కల్పించి అంతకు ముందు ఉన్న పరిస్థితులకు భిన్నంగా మహిళలను వంటింటికి మాత్రమే పరిమితం చేసి వారి హక్కులను కాలరాచిన పరిస్థితుల నుండి ఈరోజు దేశాన్ని పాలించే పరిస్థితిలకు యుద్ధాలలో యుద్ధ విమానాలు నడిపే స్థాయికి మహిళలు ఎదగడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులే ముఖ్య కారణమన్నారు.ప్రపంచంలో ఎన్నో దేశాలు మన దేశం కంటే వెనకాల స్వతంత్రం వచ్చి



రాజ్యాంగాలు రచించుకున్నప్పటికీ అంతర్గత యుద్ధాలతో అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో కూడా 78 సంవత్సరాల తర్వాత కూడా భారత రాజ్యాంగం చెక్కుచెదరకుండా నిటారుగా నిలబడి ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలవడంలో ప్రపంచ మేధావిఅంబేద్కర్ కృషి అనితర సాధ్యమైనది. నేటి యువత ఆయన బాటలో అయనా ఆశయ సాధనలో ముందడుగు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జే బి శౌరి, మాజీ జెడ్పీ చైర్పర్సన్ గడిపల్లి కవిత, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, భారతరత్న అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెలశివకుమార్, దండోరా నాయకులు కూసపాటి శ్రీనివాస్, కొత్తగూడెం బార్అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, బీసీ నాయకులు మల్లెల రామనాథం, అంకినీడు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద హనుమంతు రావు, జై భీమ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎర్ర కామేష్, ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్, టీజీబికే ఎస్ మాజీ అధ్యక్షులు ఆవునూరి కనకరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, మిట్టపల్లి సాంబయ్య, వీరభద్ర సంఘం నాయకులు బిక్షపతి, రజక సంఘం నాయకులు నాగయ్య, టిఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, బిసి సంఘ నాయకులు ప్రభాకర్, చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చదలవాడ సూరి, మోదుగు జోగారావు (ఎస్సీ రిజర్వేషన్ సమితి రాష్ట్ర కోఆర్డినేటర్) మురళి, బండి పల్లి కిరణ్, కుంపటి నాగరాజ్, వార్డ్ మెంబర్ దంసలపూడి భాస్కర్, బడికల పుష్పలత, గాయత్రి, గిరిశం, మంద వెంకటేశ్వర్లు, మంద సాంబయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చదరపు కృష్ణమూర్తి, హెచ్ఎంఎస్ నాయకులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన మాదిగ మహిళ సమైక్య రాష్ట్ర కన్వీనర్ గాయత్రి**



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణాపరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ దండోరా మాదిగ మహిళ సమైక్య రాష్ట్ర కన్వీనర్ మాట్ల గాయత్రి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950 కంటే ముందు మహిళలకు ఏ రంగంలో కూడా ప్రాతినిధ్యం లేదని, 1950 జనవరి 26 నుండి భారతరాజ్యంగం అమలు పరిచిన నుండి నేటి వరకు అన్ని రంగాలలో మహిళలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. మాజీ దేశ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ, అలాగే రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము, మాజీ గవర్నర్స్ ప్రతిభా పాటిల్, సరోజినీ నాయుడు, మాజీ మహిళా ముఖ్య మంత్రులు మాయావతి, జయలలిత, మమతా బెనర్జీ, సుష్మా స్వరాజ్ వీరందరూ మహిళలు అయ్యుండి కూడా అత్యున్నత ఉన్నత పదవుల్లో ఉండడం అనేది డా"బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే అని వివరించారు.ఈ కార్యక్రమంలో ద్రాక్షరపు లక్ష్మీ, చంద్రకళ, హేమలత, దేవా, సుజాత తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**-జిల్లా సహాయ ఎన్నికల అధికారి సంకీర్త్**

**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్)** ఈ నెల 11 న జరగబోయే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి పినపాక ఎంపీడీఓ పోటు సంకీర్త్ తెలిపారు.పినపాక మండలంలో మొత్తం 23 పంచాయతీలలో మూడు పంచాయతీల సర్పంచ్ లు,28 వార్డు మెంబర్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.ఇప్పటికే బ్యాలెట్ బాక్సులు చేరుకున్నాయన్నారు. మొత్తం 202 పోలింగ్ బూత్ లు ఉండగా...174 పోలింగ్ బూత్ లలో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు ఓటరు గుర్తింపు కార్డును తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.మండలంలో ఏడూళ్ల బయ్యారం, జానంపేట, సీతంపేట గ్రామాలు కొంత సమస్యాత్మకంగా ఉన్నాయని ఆయా గ్రామాల్లో భద్రతను పెంచుతామని తెలిపారు. అనంతరం కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి ఏర్పాట్లను ఎంపిఓ వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కల్పించిన ఎస్సై సాయి కిషోర్ రెడ్డి

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)** మండల పరిధిలో గల మందలపల్లి, ముష్టిబండ గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అవగాహన సదస్సు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్ రోజు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై తో పాటు సిబ్బందిఎస్సై తో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సినిమా షూటింగ్
# ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, క్లాప్ కొట్టి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి కి ఎంపీ ఆర్ఆర్ఆర్ తో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని, హీరో పునీత్ శివరాజ్ కుమార్ దంపతులు, నిర్మాత నల్లారి సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేష్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
గుండాల మండలంలో న్యూ డెమోక్రసీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ(యం యల్ ) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సి పి ఐ(యం యల్) న్యూ డెమోక్రసీ గుండాల మండల నాయకులు, మాజీ ఎంపీపీ పెండకట్ల పెంటన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో 11 పంచాయతీలు ఉన్నాయని, అందులో 8 సర్పంచ్ స్థానాలలో 67 వార్డు స్థానాలలో న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థులు పోటీలో నిలిచారని అన్నారు. సాయనపల్లిలో తాము ఆదివాసి స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తున్నామని, మామ కన్నులో రాజకీయాల కతీతంగా స్వతంత్ర అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. సిపిఐ(యం యల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ బలపరుస్తూ పోటీలో ఉన్న రోళ్లగడ్డ పంచాయతీ అభ్యర్థి పునేం విజయ, లింగగూడెం పాయం నాగేశ్వరరావు, గుండాల కోరం సీతారాములు, పడుగోని గూడెం పర్షిక రవి,ముత్తాపురం గొగ్గల సౌజన్య, కాచినపల్లి జర్పుల కిషన్, శెట్టిపల్లి ఈర్ప రాజేష్,చెంబునిగూడెం వట్టం అశ్విని సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారని వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
ఉద్యమమే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సి.పి.ఐ(యం.యల్) న్యూ డెమోక్రసీ కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే ఈ ప్రాంత ప్రజలను ఐక్యం చేసి సంఘటిత పరిచి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. ఈ పోరాట ఫలితమే పేద ప్రజలందరికీ నీ, నా అనే తేడా లేకుండా 5 నుంచి 20 ఎకరాల వరకు పోడు భూమిని సాధించి పెట్టిందని అన్నారు. ఈ భూమి కోసం కోటన్న, బాటన్న, కొండన్న నుంచి మొదలుకొని నేటి లింగన్న వరకు వందలాదిమంది తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, తమ రక్తాన్ని చిందించారని అన్నారు. ఈ ప్రాంత పేద ప్రజల మౌలిక సమస్యల కోసం నిరంతరం పోరాడి అనేక సమస్యలను సాధించి ప్రజల మధ్య ఉండే తమ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు పునెం మంగన్న, పాయం యల్లన్న, ఈసం మంగమ్మ,గడ్డం లాలయ్య, ఆరెం నరేష్, బాణోత్ లాలు, యాసారపు వెంకన్న, ఈసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై టీబీజీకేఎస్ ఒకరోజు నిరసన దీక్ష

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**
గత రెండేళ్లుగా సింగరేణి కార్మికుల పట్ల యాజమాన్యం మెడికల్ బోర్డుపైన వ్యవహరిస్తున్న శైలికి నిరసనగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఒక రోజు నిరసన దీక్ష ఆర్.జీ-1 జిఎం ఆఫ్ ఎదుట నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుగంటి చందర్, పుట్ట మధుకర్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 80% సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుదేషన్ చేశారన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన నాటి నుండి ఈ రెండేళ్ల కాలంలో 6 బోర్డులు మాత్రమే నిర్వహించి అందులో ఒక బోర్డు రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ వారికి నిర్వహించి 8 నెలల పైబడి అన్ఫిట్ లో ఉంచబడిన కార్మికులను 55 మందిలో ఐదుగురు మాత్రమే అన్ఫిట్ చేయడం అన్యాయన్నారు. అదే రకంగా గుండె జబ్బులు పెరాల్సిస్ మరియు మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్ఫిట్ లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 130 బోర్డుకు పిలిచి సుమారు 23 మందిని మాత్రమే అన్ఫిట్ చేయడం దుర్మార్గమని తీవ్ర దీర్ఘ కాల వ్యాధులతో నడవలేని స్థితిలో మరియు కదలలేని స్థితిలో ఉన్న కార్మికులను ఫిట్ చేయడం మరియు ఫిట్ ఫర్ సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఇవ్వడం అన్యాయమని కార్మికుడు పని చేయలేని స్థితిలో కదలలేని స్థితిలో ఉంటే ఈ విధంగా వ్యవహరించడం వల్ల ఆ కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరగడమేనన్నారు. ఇటువంటి పరిస్థితుల పట్ల గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తూ మెడికల్ బోర్డు సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నాయని బోర్డు జరుగుతున్న లోపలను వెంటనే జులై నెలలో మరియు నవంబర్ నెలలో నిర్వహించిన మెడికల్ బోర్డులలో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని సవరించడానికి మళ్ళీ ఒక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఫిట్ చేసిన కార్మికులందరినీ బోర్డుకు పిలిచి అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ జి 1 ఏరియా జి ఏం ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేశారు. ఈ దీక్షకు టీబీజీకేఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్మూర్తి, నూనె కొమరయ్య, పార్లపల్లి రవి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, బోరింగ్ శంకర్, అశోక్ ఆంజనేయులు, టీబీజీకేఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాయం మాట తప్పారు.. పార్టీ కట్టుబడి ఉంది

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిడిపి మద్దతుతో విజయం సాధించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆ పార్టీకి ఇచ్చిన మాట తప్పినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తెలిపారు. ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల శంకర్, కె వి రావు లు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ లీడర్లు స్నేహపూర్వక మైత్రిని కొనసాగిస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకు సహకరించడం జరిగిందని తెలిపారు.ఆ సమయంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసి ఒత్తిడిలు తెచ్చినా వారి బెదిరింపులకు తలొగ్గకుండా ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడడం జరిగిందని .... స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు పూర్తిగా ఉంటుందని సమితి సింగారం గ్రామపంచాయతీ సిట్టింగ్ సర్పంచ్ స్థానాన్ని తిరిగి గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆ మాట తప్పారనే విషయాన్ని టిడిపి లీడర్లు బ్రహ్మయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో



ఆరోజు చర్చల్లో ఉన్న డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య తో పాటు రాష్ట్ర పార్టీ లీడర్లు ఇచ్చిన మాటకు కట్టుబడి టిడిపి అభ్యర్థి బచ్చల భారతి గెలుపు కోసం ప్రచారం చేయడం జరుగుతుందని బ్రహ్మయ్య హామీ ఇచ్చారన్నారు.కాంగ్రెస్ పార్టీ మద్దతుతో టిడిపి సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతిని భారీ మెజారిటీతో గెలిపించి తమ నైతికతను చాటుకుంటామని.ఎన్నికలు ఏవైనా దమ్ము, ధైర్యంతో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు సాగుతున్న బ్రహ్మయ్య నాయకత్వంలో తామంతా సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- **బహుజనులకు రాజ్యాధికం దక్కేవరకు పోరాడుతాం**
- **జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
బహుజనులకు రాజ్యాధికారం దక్కేవరకు పోరాడుతామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శనివారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపకుడు, బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, న్యాయకోవిదుడని అంటరానితనం,కుల వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్లు కూడా తాగే పరిస్థితి లేని,మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం,ఉన్నతమైన పదవులలో ఉంచడం కోసం తాను నిలువునా కొవ్వొత్తిలా కరుగుతూ అణగారిన వర్గాల వారిని అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కును సాధించి మన విలువను పెంచిన మహా దేవుడు అన్నారు.ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈదేశ ప్రజలకు రక్షక కవచమని,రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన ఆశయాలు సాధించడం,ఆయన ఆలోచన విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో



మార్పును తేవడం మన కర్తవ్యమన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు వీరు నాయక్,కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, వినయ్,గజ్జెల శంకర్, తదితరులు పాల్గొన్నారు